# 25

# విశ్వాస గీతము

## (యెషయా 26)

25వ అధ్యాయములోని స్తుతి గీతము, తీర్పును గురించి సూచిస్తుంటే, ఈ అధ్యాయం ఒక విడుదలను వ్యక్తం చేసే గీతముగా అందించబడుతుంది. దీనిలోని మాటలు దేవునియందు ఆనందించుట ఎందుచేతనంటే ఆయనే వారికి బలమునిచ్చువాడును, ఆయన తన ఉద్దేశాన్ని ప్రణాళికను నెరవేర్చుకొనువాడై యున్నాడని తెల్పబడుచున్నది.

### దేవుని బలమైన పట్టణ నివాసులు (26:1-6)

ఆ దినమున యూదాదేశములో జనులు ఈ కీర్తన పాడుదురు -

బలమైన పట్టణ మొకటి మనకున్నది
రక్షణను దానికి ప్రాకారములుగాను బురుజులుగాను ఆయన నియమించియున్నాడు.
సత్యము నాచరించు నీతిగల జనము ప్రవేశించునట్లు ద్వారములను తీయుడి.
ఎవనిమనస్సు నీమీద ఆనుకొనునో
వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు.
ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచి యున్నాడు.
యెహోవా యెహోవాయే నిత్యాశ్రయదుర్గము
యుగయుగములు యెహోవాను నమ్ముకొనుడి.
ఆయన ఉన్నతస్థల నివాసులను ఎత్తయిన దుర్గమును దిగగొట్టువాడు
ఆయన వాని పడగొట్టెను నేలకు దాని పడగొట్టెను
ఆయన ధూళిలో దాని కలిపి యున్నాడు
కాళ్లు, బీదలకాళ్లు, దీనులకాళ్లు, దాని త్రొక్కుచున్నవి.

"బలమైన పట్టణ మొకటి మనకున్నది" (1 వచనం) అంటూ యూదా ప్రజల కీర్తన ప్రారంభమగుచున్నది. అవసాన కాలంలో అపాయ సమయాల్లో ఆ చుట్టు ప్రక్కల పరిగణాల్లో జీవించే ప్రజలు వారిని వారు కాపాడుకోడానికి గట్టి ప్రాకారముగల పట్టణాలకు పారిపోయేవారు. ఆ పట్టణంలో ప్రభువు సన్నిధి దాని బలాన్ని నికరం చేస్తుంది. "క్షేమము" అనబడిన మాట హెబ్రీ పదమునుండి వచ్చింది. తర్జుమా ప్రకారము "రక్షణ" (*yeshuah*) అని అర్థమిస్తుంది. ఆంగ్ల భాషననుసరించి యిది ఆఖరి మాట అయినప్పటికి హెబ్రీ కీర్తనలో యిది మొదటి పదంగా స్థానం కలిగియున్నది (నొక్కి వక్కాణింపబడిన స్థాయి). తరువాత చెప్పబడిన పదాలు జీవితంలో క్షేమము లేక రక్షణ ఎంత ప్రాముఖ్యమైన వైపునవున్నాయో వివరిస్తున్నది.

"నీతిగల జనము" (2 వచనం) "సత్యమునాచరించు" జనులు వారు నమ్మకస్థులైయున్నారు. మొదటి అధ్యాయంలో యిలాంటి లక్షణములు లేని ఇశ్రాయేలీయులను దేవుడు నిందించడం చూస్తున్నాము. "అయ్యో, నమ్మకమైన నగరము వేశ్య ఆయెనే!" (1:21).

అయితే, పునరుద్ధరించబడిన ఇశ్రాయేలును యిలా పిలుస్తారు, “నీతిగల పట్టణమనియు నమ్మకమైన నగరమనియు నీకు పేరు పెట్టబడును” (1:26). మనము ఎప్పటికి గుర్తెరిగి యుండవలసినదేమనగా “నీతి జనములు ఘనతక్కెకుటకు కారణము పాపము ప్రజలకు అవమానము తెచ్చును” (సామెతలు 14:34).

తరువాత యెషయా ఈ జవాబునిచ్చాడు: “ఎవనిమనస్సు నీమీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు” (3 వచనం). “ఆనుకొనిన మనస్సు” అనగా “యెహోవాయందు విశ్వాసముంచుట” “పరిపూర్ణ శాంతి” అనగా అసలైన “శాంతి” ఈ మాట లేఖన భాగంలో రెండు పర్యాయాలు మరలా మరలా ప్రస్తావించబడినది. ఇక్కడ “శాంతి” (*shalom*) యొక్క ఉద్దేశము “నిండైన, పరిపూర్ణత, సంపూర్ణత” (9:6 చూడు) అనునవి.

“యుగయుగములు యెహోవాను నమ్ముకొనుడి” (4 వచనం) అంటూ ప్రవక్త అర్థిస్తున్నాడు. యెషయా ప్రవచనం యొక్క ప్రాముఖ్యమైన అంశము అష్షూరుతో సంధిచేసుకోవడంలో తనకు పరిపూర్తి నమ్మకంవుందంటూ ఆహాజు ఎంతో ఉబలాట పడ్డాడు (యెషయా 7వ అధ్యాయం). హిజ్కియా బబులోను యొక్క శక్తిసామర్థ్యాల మీద ఆధారపడడంలో ఆకర్షించబడినాడు (యెషయా 39వ అధ్యాయం). ప్రజలు తమ ఆయుధ సంపత్తి ప్రాకారాలుగల పట్టణాల యందు నమ్మికయుంచారు (యెషయా 31:1).

మనం కూడ జాగ్రత్తగా యుండనట్లయితే మనం కూడ అదే పాపానికి గురవుతాం. లవొదికయవారు ఈ విధంగా అన్నందుకు ఎంతగానో మందలించబడినారు “నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు” (ప్రకటన 3:17బి). వాస్తవానికి లోకముతో పోల్చిచూస్తే మనం కూడ సంపన్నులమే. జాగ్రత్త, మన ఆస్తిపాస్తుల పట్ల మన నమ్మకం పెట్టకూడదు, మన శక్తి సామర్థ్యాలయందు లేదా మన విధ్యాబుద్ధులయందు నమ్మికయుంచకూడదు. మనం గనుక జీవముగల దేవునియందు తప్ప వీటియందు నమ్మికయుంచినట్లయితే మోసపోతాం సుమా!

“నిత్యాశ్రయ దుర్గము” దేవుడు యిక్కడ వివరించబడ్డాడు – అక్షరార్థంగా, “యుగములలో బండ” యెషయా “ఆశ్రయ దుర్గము” (17:10) అని దేవుని ప్రస్తావించాడు, ఆయన తప్ప మరొక దేవుడు లేడు (44:8). సంఘము కట్టబడు “బండగా” యేసును గూర్చి పేతురు ఒప్పుకొన్నాడు (మత్తయి 16:16).

5 మరియు 6 వచనాలు గమనించినట్లయితే, అది “విగ్రవీగుతున్న పట్టణము.” అది గర్వంతో తలబిరుసుతనంతో ప్రభువైన దేవునికి వ్యతిరేకంగా నిలుస్తున్నది. అది ఒక భయంకర నష్టానికి గురికాబోతుంది. “మొత్తబడినవారు,” “నిస్సహాయులైనవారు” ప్రభువు ద్వారా గుర్తించబడతారు.

### నీతిమంతుల మార్గము (26:7–10)

జీవితాన్ని గురించి అభివర్ణించడంలో బైబిలు ఎలా నిర్వచిస్తుందంటే ఒక వ్యక్తి అనుసరించే మార్గం, లేక జాడ అని.[1] ఔను క్రైస్తవ జీవితం “ఒక మార్గం” (అపొస్తలుల కార్యములు 9:2; 19:9, 23; 22:4; 24:22). యేసు తన శిష్యులతో యిలా అన్నాడు, “నేను మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు” (యోహాను 14:6). ఈ రోజుకు కూడ అది సత్యమే. అది దేవుని మార్గం అయివుండవలెను లేదా అది

“మార్గం కానేకాదు” సుమా. ఒక వ్యక్తి ఏ “మార్గాన్ని” ఎన్నుకుంటున్నాడో అదే ముఖ్యము. అతడు తనకున్నదాన్నిబట్టి ఒక వ్యక్తి యొక్క జీవితమంతా నిర్ణయించబడుతుంది.

> నీతిమంతులు పోవుమార్గము సమముగా ఉండును
> నీతిమంతుల త్రోవను నీవు సరళముచేయుచున్నావు.
> యెహోవా, నీ తీర్పుల మార్గమున నీవు వచ్చుచున్నావని
> మేము నీకొరకు కనిపెట్టుకొనుచున్నాము
> మా ప్రాణము నీ నామమును నీ స్మరణను ఆశించుచున్నది.
> రాత్రివేళ నా ప్రాణము నిన్ను ఆశించుచున్నది
> నాలోనున్న ఆత్మ ఆసక్తితో నిన్ను ఆశ్రయించుచున్నది.
> నీ తీర్పులు లోకమునకు రాగా లోకనివాసులు నీతిని నేర్చుకొందురు.
> దుష్టులకు దయచూపినను వారు నీతిని నేర్చుకొనరు
> వారు ధర్మక్షేత్రములో నివసించినను
> యెహోవా మహాత్మ్యము ఆలోచింపక అన్యాయము చేయుదురు.

“నీతిమంతుల త్రోవ” “సమము” చెప్పబడింది (7 వచనం). “సమము” (*meshar*) లేదు “చదరము” లేదా “చదునుగా” మరియు “తిన్నని” లేక “న్యాయబద్ధమైన” అంటూ అనేక అర్థాలు తీసుకోవచ్చు. “సమము”[2] అనేదానికి హెబ్రీ పదము యిది. రెండు విధములుగా వాడబడినది. గట్టి, కరుకైన యూదా మార్గములగుండ ప్రయాణంచేయాలంటే అంత సుళువైన విషయం కాదు. ఆయన నీతియుక్తమైన మార్గాలను అనుసరించేవారి మార్గాలను ఆయన సమముగా, సరళంగా చేస్తాడు.

ఈ కీర్తన యిలా కొనసాగుతుంది, “మేము నీకొరకు కనిపెట్టుకొనుచున్నాము” (8 వచనం). యిక్కడ “కనిపెట్టుకొనుట” ప్రభువు కొరకు కనిపెట్టుకొనుట వాక్య సంబంధముగా నమ్మకానికి నిరీక్షణకు గుర్తు (33:2).[3] ప్రభువే మన “హృదయవాంఛయైయున్నది” అంటూ కీర్తనాకారుడు కీర్తన పాడుచున్నాడు, “ఆకాశమందు నీవు తప్ప నాకెవరున్నారు? నీవు నాకుండగా లోకములోనిది ఏదియు నా కక్కరలేదు” (73:25). ప్రతి క్రైస్తవుని యొక్క ఆశ అదైయుండును గాక!

దేవుని యొక్క తీర్పును గురించి అనుభవం కావాలి అంటే “నీతిని నేర్చుకోవడం” మంచిది (9 వచనం). దేవుని యొక్క తీర్పులు తరుచుగా వ్యతిరేకత కనబర్చినప్పటికి, వ్యతిరేక భావాలు కన్పించినప్పటికి కొన్ని కొన్ని సానుకూలతల కూడ కనబడతాయి. ఇశ్రాయేలు యొక్క క్షేమము దేని మీద ఆధారపడి ఉన్నదంటే వారు దేవుని యొక్క తీర్పు ఆయన క్రమశిక్షణ ఎలావుంటుందో యున్నదాన్నిబట్టి మోషే తన వీడ్కోలు సందేశంలో యిలా అన్నాడు,

> చూడుము; నేడు నేను జీవమును మేలును మరణమును కీడును నీ యెదుట ఉంచియున్నాను. నీవు బ్రదికి విస్తరించునట్లుగా నీ దేవుడైన యెహోవాను ప్రేమించి ఆయన మార్గములందు నడుచుకొని ఆయన ఆజ్ఞలను కట్టడలను విధులను ఆచరించుమని నేడు నేను నీకాజ్ఞాపించుచున్నాను. అట్లు చేసినయెడల నీవు స్వాధీనపరచుకొనుటకు ప్రవేశించు దేశములో నీ దేవుడైన యెహోవా నిన్ను ఆశీర్వదించును (ద్వితీయోపదేశకాండము 30:15, 16).

కీర్తనకారుడు యిలా అంటున్నాడు, “యెహోవాయందైన భయము పవిత్రమైనది, అది నిత్యము

నిలుచును; యెహోవా న్యాయవిధులు సత్యమైనవి, అవి కేవలము న్యాయమైనవి" (కీర్తనలు 19:9).

ఒక చేదు నిజమేమంటే దుష్టులు ఈ పాఠాన్ని నేర్చుకోలేదు. యాజకులు సైతం వారి వారి దుష్టత్వం ద్వారా దేవుని యొక్క మహోన్నతుని శక్తి సంపన్నతను గ్రహింపలేకయున్నారు. (2:19, 21 చూడు.)

## దేవుడు విజయానికి నడిపిస్తాడు (26:11-19)

యెహోవా, నీ హస్తమెత్తబడి యున్నది గాని జనులు దాని చూడనొల్లరు
జనులకొరకైన నీ ఆసక్తిని చూచి వారు సిగ్గుపడుదురు
నిశ్చయముగా అగ్ని నీ శత్రువులను మ్రింగివేయును.
యెహోవా, నీవు మాకు సమాధానము స్థిరపరచుదువు
నిజముగా నీవు మా పక్షముననుండి మా పనులన్నిటిని సఫలపరచుదువు.
యెహోవా, మా దేవా,
నీవు గాక వేరు ప్రభువులు మమ్ము నేలిరి
ఇప్పుడు నిన్నుబట్టియే నీ నామమును స్మరింతుము
చచ్చినవారు మరల బ్రదుకరు ప్రేతలు మరలలేవరు
అందుచేతను నీవు వారిని దండించి నశింపజేసితిని
వారికను స్మరణకు రాకుండ నీవు వారిని తుడచి వేసితివి.
యెహోవా, నీవు జనమును వృద్ధిచేసితివి జనమును వృద్ధిచేసితివి.
దేశముయొక్క సరిహద్దులను విశాలపరచి నిన్ను నీవు మహిమపరచుకొంటివి.
యెహోవా, శ్రమలో వారు నిన్ను తలంచుకొనిరి
నీ శిక్ష వారిమీద పడినందున వారు విశేషముగా దీన ప్రార్థనలు చేసిరి
యెహోవా, ప్రసూతికాలము సమీపింపగా
గర్భవతి వేదనపడి కలిగిన వేదనలచేత మొఱ్ఱపెట్టునట్లు
మేము నీ సన్నిధిలో నున్నాము.
మేము గర్భము ధరించి వేదనపడితిమి
గాలిని కన్నట్టు ఉంటిమి
మేము లోకములో రక్షణ కలుగజేయకపోతిమి
లోకములో నివాసులు పుట్టలేదు.
మృతులైన నీవారు బ్రదుకుదురు
నావారి శవములు సజీవములగును
మంటిలో పడియున్నవారలారా, మేల్కొని ఉత్సహించుడి.
నీ మంచు ప్రకాశమానమైన మంచు
భూమి తనలోని ప్రేతలను సజీవులనుగా చేయును.

11 వచనంలోవున్న "యెహోవా, యెహోవా మాదేవా" (*YHWH*) అంటూ దైవ నామాన్ని యాచన చేయడం ఈ పై వాక్య భాగంలో ఆరు పర్యాయాలు వాడబడి ఉన్నది. (12 వచనంలో మాత్రమే "ప్రభువా" అని యున్నది.) ఇక్కడ ప్రభువా అనేపదం "యెహోవా" "Yahweh" ఈ పదాన్ని లేక నామాన్ని దేవుడు ఇశ్రాయేలీయులతో నిబంధన చేసినప్పుడు వాడింది, అది వారితో ఆయనకున్న వ్యక్తిగత సంబంధాన్ని తెల్పుచున్నది. ఆయన మండుచున్న పొద అనే ఘట్టం ద్వారా ఈ నామాన్ని మోషేకు తెలియజేసినాడు (నిర్గమకాండము 3:12-14).

ఈ వచనంలో "చూచుట" అనే ప్రక్రియ రెండు పరిజ్ఞానాలతో వాడబడినట్లున్నది. మొదటిగా "చూచుటకు" అని వాడబడింది. అంటే "గ్రహించుట, గ్రాహ్యం చేసుకొనుట" అనే అర్థంతో, వారి వారి వ్యవహారాల్లో ప్రజలు దేవుని హస్తాన్ని అర్థం చేసుకోలేక పోయారు, రెండవ విధంగా అది ఒక ఆజ్ఞారూపకంగా వాడబడినది, అనగా "వారు మీ ఆసక్తిని చూడనివ్వండి" అని అర్థం. దీంట్లో మరో అంతరార్థం వుండకపోలేదు, అదేమంటే యిప్పటికి ప్రజలు చూడకపోయినప్పటికి, రాబోవు రాజుల్లో చూస్తారు. మానవ పరిస్థితుల్లో దేవుడెలా జోక్యం చేసుకొని తన కార్యలను కొనసాగిస్తాడో గ్రహించగలరు.

అనేకులు ఈ రోజుల్లో దేవుని హస్తాన్ని వారి వారి జీవితాల్లో చూడలేకపోవుచున్నారు. వారి జీవితాలు ఎలా ఉన్నాయంటే, దేవుడు లేనట్లు లోకంలో జరిగేవాటిని ఆయన పట్టించుకోవడం లేనట్లు ఉన్నాయి. వాక్యమేమని చెబుతుందంటే, "ఇదిగో, ఆయన మేఘారూఢుడై వచ్చుచున్నాడు; ప్రతి నేత్రము ఆయనను చూచును, ఆయనను పొడిచినవారును చూచెదరు; భూజనులందరు ఆయనను చూచి రొమ్ము కొట్టుకొందురు; అవును ఆమేన్" (ప్రకటన 1:7). భూమిమీద అనేక "ప్రభువులు" ఏలిక చేశారు. కాని అందరికి ఒకే ఒక ప్రభువే అధికారి! ఆ ప్రభువే "సమాధానము స్థిరపర్చేవాడు" (12, 13 వచనాలు).

14వ వచనం గమనించినట్లయితే, "చచ్చినవారు మరల బ్రదుకరు ప్రేతలు మరలలేవరు అందుచేతను నీవు వారిని దండించి నశింపజేసితివి వారికను స్మరణకు రాకుండ నీవు వారిని తుడిచివేసితివి." సమాన్య పునరుత్థానం వున్నదన్న సత్యం అబద్ధమని రుజువు చేయుటకు ఈ వాక్యమును ఉపయోగించుట తప్పు. బైబిలు ఈ విధంగా ఎంతో స్పష్టంగా చెబుతుంది, "ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో ఉన్నవారందరు ఆయన శబ్దము విని మేలుచేసినవారు జీవ పునరుత్థానమునకును కీడుచేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు" (యోహాను 5:28బి, 29). ఇశ్రాయేలీయులను అణగద్రొక్కిన వానిని గురించి యిక్కడ యెషయా ప్రస్తావిస్తున్నాడు. దేవుడు వారిని శిక్షిస్తాడు మరియు సర్వనాశనం చేస్తాడు, చివరకు వారి గురించిన జ్ఞాపకాలను సైతం నామరూపాల్లేకుండ చేస్తారు.

ఈ విధంగా శిక్షించడానికి విభిన్నంగా యెషయా యిలా అంటున్నాడు, "దేశముయొక్క సరిహద్దులను విశాలపరచి నిన్ను నీవు మహిమపరచుకొంటివి" (15 వచనం). ఎవరైతే తనయందు నమ్మిక యుంచుతారో వారికి ప్రభువైన దేవుడు ఎంతో అభివృద్ధి దయచేస్తాడు.

16 నుండి 19 వచనంలో ఉన్న వివరణ మొదటి ముప్పైతొమ్మిది అధ్యాయాల్లో నిక్షిప్తమైయున్నట్లు చెప్పగలము. మనుష్యులందరి సామర్థ్యాలమీద ఆధారపడడం గొప్ప నష్టాన్ని కలిగిస్తుంది, కాని ప్రభువు మీద ఆధారపడియుంటే జీవనాధారమైయుంటుంది. ఈ రోజుల్లో కూడ యిది నిజమైయున్నది. దేవుని పట్ల మన పూర్తి నమ్మకత్వం ఆత్మ ద్వారా క్రీస్తు ద్వారా జీవించడానికి సామర్థ్యతను కలిగిస్తుంది (గలతీయులకు 5:16-26).

## తీర్పు వచ్చుచున్నది (26:20, 21)

నా జనమా, ఇదిగో వారి దోషమునుబట్టి భూనివాసులను శిక్షించుటకు
యెహోవా తన నివాసములోనుండి వెడలి వచ్చుచున్నాడు
భూమి తనమీద చంపబడినవారిని ఇకను కప్పకుండ తాను త్రాగిన రక్తమును
బయలుపరచును.

నీవు వెళ్లి నీ అంతఃపురములలో ప్రవేశించుము
నీవు వెళ్లి నీ తలుపులు వేసికొనుము
ఉగ్రత తీరిపోవువరకు కొంచెముసేపు దాగియుండుము.

20 వచనంలో మూడు వివరణలున్నవి: "వచ్చుట," "సమీపించుట," "మరుగుపర్చుట." యూదా ప్రజలకు దేవుని తీర్పు ఎంతో అత్యవసరమైయున్నది. నోవహు జలప్రళయము నుండి తప్పించుకోడానికి ఓడలోనికిరావడం ద్వారా దేవుని తీర్పుకు సన్నాహాలు చేశాడు (ఆదికాండము 7:7). ఐగుప్తులో దేవుని శిక్షకునిబట్టి ప్రథమ సంతతి శిశువు మరణించు సమయంలో ఇశ్రాయేలు ప్రజలు అంతకుమునుపు రాత్రి పస్కా నాచరించుట ద్వారా దేవుని శిక్షను తప్పించుకొన్నారు (నిర్గమకాండము 12:12, 13) ఇక్కడ గమనించవలసిన ప్రాముఖ్యమైన ఉద్దేశమైయుందంటే, ప్రభువు తనకు విధేయులైనవారికి పరిపూర్తి రక్షణ, క్షేమాన్ని ప్రసాదిస్తాడు అని.

యెషయా యింకా యిలా అంటున్నాడు, "భూనివాసులను శిక్షించుటకు యెహోవా తన నివాసంలోనుండి వెడలి వచ్చుచున్నాడు" (21 వచనం). మీకా ప్రవక్త కూడ దేవుని తీర్పు గురించి వివరించుటకు యిదే భాషను వాడుచున్నాడు: "ఇదిగో యెహోవా తన స్థలము విడిచి బయలుదేరుచున్నాడు, ఆయన దిగి భూమియొక్క ఉన్నతస్థలములమీద నడువబోవుచున్నాడు. ఆయన నడువగా అగ్నికి మైనము కరుగునట్లు పర్వతములు కరిగి పోవును, లోయలు విడి పోవును, వాటముమీద పోసిన నీరు పారునట్లు అవి కరిగి పారును" (మీకా 1:3, 4).

---

సూచనలు

[1]కీర్తనలు 27:11; 119:35, 105; సామెతలు 4:26 చూడు. [2]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1972), 449. [3]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 477.

---

## వాక్యభాగాన్ని బోధించుట

ఎడ్డీ క్లోయర్

---

### ❖❖❖ శాంతి పూర్ణ శాంతి ❖❖❖
### (26:3)

యెషయా 26వ అధ్యాయంలో ఉన్న మూడవ వచనం ఎంతో మనోహరమైనది. "ఎవనిమనస్సు నీమీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచి యున్నాడు" (3 వచనం) అని అంటుంది. ఈ చిన్న వచనం సైతం మానవ హృదయాన్ని ప్రశ్నించుచున్నట్లుగా యున్నది. "ఎక్కడ నిజమైన శాంతి లభిస్తుంది?" అంటు పదే పదే ప్రశ్నిస్తున్నది.

*ఈ వచనం మొదట్లో ఏమంటున్నదంటే, శాంతి దేవునిలోనే కనుగొనబడుతుంది.* ఇక్కడ ప్రత్యేకంగా నొక్కి చెప్పబడిన మాటలు "నీలోనే" అని అదే స్పష్టపర్చబడియున్నది. ఇక్కడ

మనం గమనిస్తున్న సందర్భమేమంటే దేవుడు తన ప్రజలకు చేసినదాన్ని బట్టి ఉల్లసించుట. ఈ గీతం యిలా వినిపిస్తుంది, "యెహోవా యెహోవాయే నిత్యాశ్రయదుర్గము యుగయుగములు యెహోవాను నమ్ముకొనుడి" (4 వచనం). క్రొత్త నిబంధనలో "సమాధానకర్తయగు దేవుడు" (రోమీయులకు 15:33) అంటూ చెప్పబడడం చూడడం వల్లన మనమేమి ఆశ్చర్యపడడం లేదు.

శాంతి కలిగి జీవించడానికిగల రెండు ప్రభావ లక్షణాలను గురించి ఈ వచనంలో యివ్వబడినది. *మొదటిదేమనగా విశ్వాస నమ్మికలుగల హృదయంలోనే శాంతి కనుగొనబడుతుంది.* తనయందు నమ్మికయుంచనివారి హృదయంలో దేవుడు బలవంతాన శాంతిని క్రుమ్మరించడు. దేవుడు "ఉంచక" ముందు మనం "ఉంచాలి" సుమా! దేవుడు మనకు కోటగా, రక్షణశృంగముగా ఉండాలి అంటే ఆయనను కోటగా, రక్షణ శృంగముగా ఉన్నాడని సంపూర్తిగా నమ్మాలి.

దేవుడు రెండు రకముల శాంతిని మనకనుగ్రహించుచున్నాడు. ఏ వ్యక్తియైతే ఎంతో విశ్వాసముతో తనను సమీపిస్తాడో అతనికి చట్టబద్ధమైన శాంతిని ప్రసాదిస్తాడు. ఎవరైతే దేవుని కోపాగ్నికి గురికాకుండ ఉన్నారో వారికి ఈ రకమైన శాంతిని ఆయన ప్రసాదిస్తాడు: దేవుని యొక్క న్యాయబద్ధమైన శాంతి సమాధానాల గురించి పౌలు రోమీయులకు 5:1లో వ్రాస్తున్నాడు: "కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునితో సమాధానము కలిగియుందము." ఇక్కడ చెప్పబడిన శాంతి క్షమాపణ అనే లక్షణంతో సమ్మిళితమైనదిగా యున్న శాంతివలె యుంటుంది (రోమీయులకు 2:4), యేసును ఒప్పుకొనేదిగా యుంటుంది (రోమీయులకు 10:10). క్రీస్తులోనికి బాప్తిస్మము తీసికొనబడినదైయుంటుంది (రోమీయులకు 6:3). నమ్మకస్తులు విధేయులైనవారిని దేవుడు నిందారోపణలకు దూరం చేస్తాడు. వారిని క్రీస్తుప్రభు పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదముతో నింపుతాడు (ఎఫెసీయులకు 1:3).

దీనికితోడు అలజడిలోయున్న క్రైస్తవుడు దేవుని పాదాలవద్ద తన భారాన్ని పెట్టినప్పుడు వారిని శాంతి సమాధానాలతో నింపుతాడు. ప్రార్థనావిజ్ఞాపనలతో ప్రతి భారాన్ని దేవుని వద్దకు తీసుకురావలసిందిగా క్రైస్తవులను పౌలు అర్థిస్తున్నాడు. యిలా అంటున్నాడు, "దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును" (ఫిలిప్పీయులకు 4:6, 7). ఒకరికి చట్టపరమైన శాంతియుండియుండవచ్చుగాని తనకైతాను అనుభవపూర్వకముగా శాంతిని అనుదినం పొందకుండ ఉండి యుండవచ్చు. అతడు తనకున్న భారాలను ఇబ్బందులను ప్రభువు నొద్దకు తీసుకొనివచ్చి ఆయన ఆదీనంలోవుంచేంతవరకు అతనికి నిజమైన శాంతి సమాధానాలు లభించవు, అనుభవించలేడు.

*రెండవ గురుతర లక్షణమేమంటే, ఆయన యెడల మనకున్న విశ్వాసం నిత్యం కొనసాగేదిగా ఉండాలి.* ఎవరైతే దేవునియందు సంపూర్ణ నమ్మిక యుంచుతాడో వాని హృదయంలో శాంతి సమాధానాలు నిక్షేపమైయుంటాయి. ఇంకా దీనిని విడమరచి

చెప్పాలంటే, ఈ వచనంలో, ఏ హృదయమైతే దేవుని పట్ల విశ్వాసముతో చలించకుండ వుంటుందో ఆ హృదయంలో శాంతి నెలకొని ఉంటుంది. ఎవరైనా దేవునిలో అప్పుడప్పుడు అవసరమైనప్పుడు విశ్వాసముంచే అలవాటున్నట్లయితే అతడు/ఆమె పరిపూర్ణ శాంతిని అనుభవించలేరు. ఇది శాశ్వతమైన సుధీర్ఘమైన అనుబంధం మాత్రమే! ఏ వ్యక్తి అయితే తన విశ్వాసాన్ని దేవునియందు పరిపూర్ణ నిశ్చయత కనబరుస్తాడో ఏ విధంగా కూడ చలించకుండ నిలిచియుంటాడో, దుఃఖ సమయాలు ఎదురైనప్పటికీ అతనికి దైవశాంతి సమాధానాలు ఎప్పుడూ నిండుగా నిలిచియుంటాయి. స్థిరమైన మనస్సు అనేది దేవుడిచ్చే పరిపూర్ణమైన, కళంకంలేని, నిరాటంకమైన శాంతి అయివుంటుందని యెషయా అంటున్నాడు.

అపొస్తలుల కార్యములు 27 మరియు 28 అధ్యాయాల్లో పౌలుకు కల్గిన భయానకమైన అనుభవం గురించి ప్రస్తావించబడింది. వారు ప్రయాణంచేస్తున్న ఓడ తుఫానులో చిక్కుకుంది దాదాపు పదునాలుగు రోజులు ఆ ఓడ సిబ్బందిగాని అతనుగాని ఆహారం లేక అలమటించారు. ఈ ఓడ భయంకర అలల తాకిడికి కొట్టుకొనిపోయి ఎవరికి తెలియని ఒక ద్వీపాన్ని చేరుకుంది. దాంట్లోని ప్రయాణికులు సైతం జీవితం మీద ఆశలు వదలుకున్నారు. అలల తాకిడికి ఒక అగ్గిపెట్టెలా కొట్టిమిట్టాడుతుంది. నెమ్మదిగా దాంట్లోకి నీరు ప్రవేశించి బీభత్సాన్ని సృష్టించింది. ఇలాంటి భయానక పరిస్థితుల్లో సైతం దైవజనుడైన పౌలు నిబ్బరంగా నింపాదిగా ఉండడం చూచిన వీరంతా ఆశ్చర్యచకితులైనారు "ఆహారము పుచ్చుకొనుడని మిమ్మును వేడుకొనుచున్నాను; ... మీలో ఎవని తలనుండియు ఒక వెంట్రుకయైనను నశింపదని చెప్పెను" (అపొస్తలుల కార్యములు 27:34). పౌలు నిజ దేవునియందు నిరీక్షణ, నమ్మకం నిలిపియున్నాడు. అతడు తుఫానులోను అదే విశ్వాశ్యత, చక్కని సూర్య రశ్మి ఆహ్లాదంలోను అదే విశ్వాస్యత, నమ్మకాలు కల్గియున్నాడు.

దేవుని యొక్క శాంతి జీవితంలోని గొప్ప శాంతి సంతోషాలకు నిలయం, అంతకంటే శ్రేష్ఠమైన బహుమానం మరేది లేదు. ఇంతవరకు వారివారి జీవితాల్లో ఆయన శాంతిని అనుభవించలేనివారు, దానికోసం ఎంతైనా వెలచెల్లించగలరు. ఏదైతేనేం అది వెలచెల్లించి కొనగల్గేది కాదు, బలవంతాన పుణికిపుచ్చుకొనేది కాదు, లేదా అంత సులువుగా అది కొనగల్గేది కాదు. అది పొందవలసిన మహా భాగ్యమే సుమా! నిబ్బరమైన, నిశ్చలమైన హృదయానికి అది దేవుని కృపావరమే.